సిద్దిపేట సంగారెడ్డి మెదక్
సోమవారం 16-3-2026
పేజీలు : 8



# కాసుల వేట అధికారుల మౌన బాట

- మాఫియా గుప్పెట్లో నర్సాపూర్ సరిహద్దులు
- పట్టించుకోని యంత్రాంగం, అక్రమార్కులకు వరం



నర్సాపూర్ (ప్రజాజ్యోతి): మండలంలోని మహమ్మదాబాద్, చిప్పతుర్తి ప్రాంతాల్లో ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్ఠకు చేరాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ 'కాసుల వేటలో' అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతుంటే, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు 'మౌనం' వ్యవహరించడం గమనార్హం.నీరుగారుతున్న 'సాండ్ బజార్':అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'సాండ్ బజార్' విధానాన్ని తెచ్చింది.

మిగతా 2లో...



## 2027 జనాభా లెక్కలు

# దేశాభివృద్ధికి కీలకం

- మొదటిసారి డిజిటల్ పద్ధతిలో జనగణన
- ఛార్జ్ అధికారులుగా మండలంలో తహసిల్దార్, మున్సిపాలిటీలో కమిషనర్
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

7 లో..



## భక్తుల కొంగుబంగారం

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి

=నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని

- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం

కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 15: కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు.

మిగతా 2లో...

# కాసుల వేట.. అధికారుల 'మౌన'బాట

**- మాఫియా గుప్పెట్లో నర్సాపూర్ సరిహద్దులు-పట్టించుకోని యంత్రాంగం,అక్రమార్కులకు వరం**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
మండలంలోని మహమ్మదాబాద్, చిప్పతుర్తి ప్రాంతాల్లో ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్ఠకు చేరాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ 'కాసుల వేటలో' అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతుంటే, యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు 'మౌనం' వ్యవహరించడం గమనార్హం.**నీరుగారుతున్న 'సాండ్ బజార్':**అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'సాండ్ బజార్' విధానాన్ని తెచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ విధానం కాస్తా అక్రమార్కులకు వరంగా మారింది. కాళేశ్వరం పరివాహక ప్రాంతాల్లో ఇసుక నిల్వలు కుప్పలుతెప్పలుగా కనిపిస్తున్నా, వాటిని అరికట్టాల్సిన వారు ఆ దిశగా కనీస చర్యలు చేపట్టడం లేదు. వరుసగా పత్రికల్లో వార్తలు వస్తున్నా, స్థానికులు మొరపెట్టుకున్నా అధికారుల్లో చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.**తప్పు ఎవరిది:**అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వారే మౌనం వహించడంతో.. అసలు తప్పు ఎవరిది అక్రమార్కులదా లేక పట్టించుకోని అధికారులదా అని స్థానికులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. మట్టి, ఇసుక మాఫియా ఆగడాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మహమ్మదాబాద్, చిప్పతుర్తి ప్రాంతాల్లో విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం



ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని, గ్రామాల అభివృద్ధి మరియు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, రామకృష్ణారావు, బంజరవి, విట్టల్ గౌడ్ మరియు కెరియర్ నాయకులు తలారి అన్వేష్, మల్లేష్ సుధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు అవుసుల మల్లేష్ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ గుత్తి కిషన్ గారు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

**- రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి**

**జహీరాబాద్ మార్చి 15(ప్రజా జ్యోతి న్యూస్):**
జహీరాబాద్ మండలంలోని మధులై తండాలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. వారిని లబ్ధిదారుడి కుటుంబం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లనుఅందించేందుకుకృషి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ చందర్ పవార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్



రెడ్డి, సీనియర్ నాయకులు జుబేర్ పటేల్,భీమ్ సింగ్ పవార్,విఠల్ పవార్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాల కోసం రైతుల దురుచూపులు

**-కేంద్రాలు ప్రారంభం కాక దళారులకు తక్కువ ధరలకు అమ్ముతున్న రైతులు**

**-మద్దతు ధర కంటే వేయ్యి నష్టం ఆవేదన వ్యక్తం చేస్తున్నా రైతులు**

**రాయికోడ్ మార్చి 15 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలో శనగ పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే పలువురు రైతులు తమ పొలాల్లో శనగ పంటను కోత కోసి నిల్వ ఉంచినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేకపోవడంతో కొంతమంది రైతులు తక్కువ ధరలకు దళారులకు పంటను అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (రూ. 5,875) కంటే తక్కువ ధరకు (రూ. 4700–5100) దళారులు శనగలను కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటను ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం కష్టంగా ఉండటంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో అమ్మకానికి ముందుకు వస్తున్నారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి నేరుగా శనగలను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుంటే రైతులకు నష్టం తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# ఖేడ్ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

మెదక్ రీజియన్ కాన్ఫరెన్స్ ను రీజన్ చైర్పర్సన్ అనిత సంజీవరెడ్డి



ఆధ్వర్యంలో పిట్లంలో ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ లైన్స్ డైరెక్టర్ గంటమనేని బాబురావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 లయన్స్ క్లబ్ లు పాల్గొనగ అందులో అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 170 సేవా కార్యక్రమాలకు 17 అవార్డులను అందించారు. ఉత్తమ అధ్యక్షులుగా సాయి సంగమేశ్వర్ , జోన్ చైర్మన్ గా రాజ్ కుమార్ కు ఇంటర్నేషనల్ అవార్డును అందించారు. అదేవిధంగా డిస్టిక్ చైర్మన్లు దిగంబర్ పాటిల్, చంద్రశేఖర్ ఆచార్య ఎక్స్లెన్స్ అవార్డులను అందజేశారు. బెస్ట్ సెక్రెటరీ మల్లేశంకు అవార్డులను కూడా అందజేశారు. అదేవిధంగా శు భారంబ్ 32 కార్యక్రమాలు, తోపాటు మెంటల్ అవేర్నెస్ ఎన్విరాన్మెంటల్ అన్నదానాలు, కంటి చికిత్సలు, హెల్త్ క్యాన్సర్ రక్తదాన శిబిరాలు పాఠశాలల విద్యాభివృద్ధి, స్కూల్ బ్యాగులు, అనాధలకు నిత్యవసర వస్తువులు ఇలా అనేక సేవా కార్యక్రమాలకు కాను అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి లైన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ లైన్స్ సభ్యులు 30 మంది పాల్గొన్నారు.

# బైకు కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి

**- దండుపల్లి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమా దం**

**మనోహరాబాద్, ప్రజా జ్యోతి మార్చ్ 15:** మనోహరాబాద్



మండలంలోని దండుపాళ్యం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ ( 22) లింగారెడ్డి పేట గ్రామానికి చెందిన మన్న స్వామి ఇద్దరు మేడ్చల్ లోని ఉపాధి నిమిత్తం వెళ్తుండగా ఆదివారం దండుపల్లి వద్దకు రాగానే మేడ్చల్ వైపు వెళ్తున్న నిఖిల్ స్వామి ఒక బైక్ పై వెళు తున్నారని వెనకనుంచి వచ్చిన కంటైనర్ ఓవర్ టెక్ చేస్తూ బైక్ ని ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే హిమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. లింగ రెడ్డి పేట గ్రామానికి చెందిన స్వామి తీవ్ర గాయాలు కావడంతో మేడ్చల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. హిమాంపూర్ గ్రామానికి చెందిన నిఖిల్ (22) మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రేషన్ దందా: తనిఖీలు లేవు తడవు లేదు

-నెంబర్ ప్లేట్లు లేకుండానే (పిడీఎస్) రవాణా

-సీతారాంపూర్‌లో వెలుగుచూసిన వైనం





నర్సాపూర్ (ప్రజాజ్యోతి): పేదల ఆకలి తీర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం అక్రమార్కుల పాలిట వరంగా మారుతోంది. నర్సాపూర్ పట్టణ కేంద్రంలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు దళారులు ముఠాలుగా ఏర్పడి పట్టణంలోని వివిధ వార్డుల్లో తిరుగుతూ.. లబ్ధిదారుల నుంచి నామమాత్రపు ధరకు పీడీఎస్ బియ్యాన్ని సేకరించి, వాటిని భారీ ధరకు పక్కదారి పట్టిస్తున్నారు. **నెంబర్ ప్లేట్లు మాయం.. అంతా రహస్యం:**బియ్యం తరలించే అక్రమార్కులు అధికారులకు చిక్కకుండా కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఒకవేళ ఎవరైనా పట్టుకున్నా, ఆ వాహనం ఎవరిది ఎక్కడి నుంచి వస్తోంది. అనే ఆనవాళ్లు లేకుండా నెంబర్లు కనుమరుగు చేస్తున్నారు. పక్క మండలాల్లో సైతం పర్యటిస్తూ విచ్చలవిడిగా సన్నబియ్యం వేట సాగిస్తున్నారు. తాజాగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో ఇటువంటి ఘటనే వెలుగుచూసింది. నెంబర్ ప్లేట్ లేని వాహనంలో బియ్యం తరలిస్తుండటాన్ని స్థానికులు గమనించారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి, తనిఖీలు ముమ్మరం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బస్టాండ్‌లో 'దప్పిక' కేక

- ఎండల తీవ్రతతో ప్రయాణికులు విలవిల



నర్సాపూర్ (ప్రజాజ్యోతి): వేసవి కాలం ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. నర్సాపూర్ పట్టణ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల పరిస్థితి దయనీయంగా మారింది. బస్టాండ్‌కు వచ్చే వారుగొంతుతడుపుకోవడానికి చుక్క నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ బస్టాండ్ నిత్యం వందలాది మంది ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటుంది. ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికులు దాహార్తితో అల్లాడిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు మంచినీరు దొరక్క తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో వేసవి వచ్చిందంటే చాలు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థలు పోటాపోటీగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేవి. కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతున్నా ఇంతవరకు ఏ ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయకపోవడం గమనార్హం. దూరప్రాంతాల నుండి వచ్చే వారికోసం బస్టాండ్‌లో కనీసం తాగడానికి నీళ్లు లేకపోవడం బాధాకరం. దాతలు స్పందించి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు పెద్ద ఊరట లభిస్తుంది. **దాతలకు.. ప్రయాణికుల విన్నపం:**మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని, నర్సాపూర్ పట్టణంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తక్షణమే స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్సు ప్రాంగణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని విన్నవిస్తున్నారు.

# నిర్లక్ష్యం వద్దు..నిబంధనే ముద్దు

హెల్మెట్‌తోనే ప్రాణరక్షణ శ్రీనివాస్




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరని, నిర్లక్ష్యం వీడి నిబంధన పాటించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం మూడో రోజు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. **నిబంధనలు పాటిస్తేనే భద్రత:**ర్యాలీలో వాలంటీర్లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. "హెల్మెట్ ధరించండి-ప్రాణాలు కాపాడుకోండి", 'మద్యం సేవించి వాహనాలు నడపవద్దు' అంటూ నినాదాలు చేశారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. శిబిర అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యత పెంచడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, రాములు మరియు 50 మంది విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు అందరం బాధ్యత వహిద్దాం

చెత్త వేస్తే జరిమానా ఖాయం కమిషనర్ హెచ్చరిక




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 15:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ జైపాల్ నాయక్ కలిసి నాలుగో వార్డు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు వార్డులోని పరిసరాల పరిస్థితిని పరిశీలించి, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం అనుమతించబడదని, అలా చేసిన వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపాలిటీ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ నాలుగో వార్డును పరిశుభ్రంగా, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. వార్డు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి పరిశుభ్రతకు తోడ్పడాలని, అందరి సహకారంతో నాలుగో వార్డును మున్సిపాలిటీలో ఆదర్శ వార్డుగా మార్చుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, నాయకులు, మహిళలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీరాయగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది బ్రహ్మోత్సవాలు

- మార్చి 19 నుంచి 22





**కౌడిపల్లి ప్రజా జ్యోతి, మార్చి 12:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలోని శ్రీరాయగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 19 నుంచి 22 వరకు నాలుగు రోజులపాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరుకానున్నారు.మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాతం, పంచామృత అభిషేకం, కంకణధారణ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం తీర్థప్రసాదాల అందజేస్తారు సాయంత్రం బండ్లు తిరుగుట, రాత్రి సూర్యచంద్రుల వీధి నాటకం మొదటి భాగం, భాగవత యక్షగానం, గరుడ వాహన సేవతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మార్చి 20న అభిషేకాలు, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం పాచి బండ్లు తిరుగుట, రాత్రి భాగవతం, అశ్వవాహన సేవ, సూర్యచంద్రుల వీధి నాటకం రెండవ భాగం ఉంటుంది.మార్చి 21న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారు. రాత్రి శ్రీవారి తిరుకళ్యాణ మహోత్సవం, అశ్వవాహన సేవ, సూర్యచంద్రుల నాటకం మూడవ భాగం నిర్వహించనున్నారు. అనంతరం లంకాదహనం, రథోత్సవం జరుగుతాయి.మార్చి 22న ఉదయం చక్రస్నానం, అభిషేకం, తీర్థప్రసాదాల పంపిణీ, ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి.ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**-బొమ్మ రెడ్డి గూడెం లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ శివకుమార్**



**అందోలు, మార్చి15, (ప్రజాజ్యోతి):**
ప్రతీ ఒక్కరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వారి అడుగు జాడల్లో నడవాలని మూసి డిప్యూటీ కలెక్టర్ ఖోల శివ కుమార్ అన్నారు. ఆదివారం నాడు అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భూమి పూజా కార్యక్రమానికి మూసి డిప్యూటీ కలెక్టర్ ఖోల శివ కుమార్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలితంగానే మనం ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. అంబేద్కర్ కొందరి వారు కాదు అందరి వారు అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు నేటికీ ఆశ్చర్యమైనవి నీ మనమంతా వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజిని గోపాల్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, నీలా బాయి రాజు, అశ్విత కిట్టు, మేనక గణేష్, శారదా బాబులల్, శ్రవంతి గణపతి, కంది మండలం విద్యుత్ శాఖ ఏఈ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, రఘు నాయక్ ,రవీందర్ నాయక్, శంకర్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొగులయ్య, శ్రీనివాస్, మాన్య, నందులాల్, అశోక్, ప్రశాంత్, శివాజీ, రాములు, సుభాష్, హరి, సంతోష్, కిషన్, శ్రీనివాస్, విగేష్, హరిచంద్, మారుతీ మోహన్, తిలక్ అబిలాష్ లు పాల్గొన్నారు.

# మల్కాపూర్ పార్క్ శుభ్రతకు గ్రామస్థుల భాగస్వామ్యం

**-గ్రామ పరిశుభ్రతకు కృషి చేస్తున్న కార్మికులకు గౌరవం-మల్కాపూర్‌లో పారిశుధ్య సిబ్బందికి సర్పంచ్ సన్మానం**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 15:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 392వ వారానికి సంబంధించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని మినీ పార్క్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్క్ పరిసరాల్లో పెరిగిన ముళ్ల పొదలను తొలగించి, అక్కడక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని సేకరించి, చీపుర్లతో ఊడ్చి పార్క్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, పాలకవర్గ సభ్యులతో కలిసి పంచాయతీ పారిశుధ్య కార్మికులను అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ బూట్లు, గ్లౌజులు, సబ్బులు, సర్ఫ్ మరియు హెయిర్ ఆయిల్ వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. గ్రామం పరిశుభ్రంగా ఉండటానికి పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామంలో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరిత, పరమేష్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, గోపాలమిత్ర అశోక్, మేకిన్ యువత సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి

**=నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని**

**- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు**

**- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 15:**
కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ





కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలుసకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత దంత వైద్య శిబిరం

**- సద్వినియోగించుకోవాలని పిలుపు**

**- మున్సిపల్ కమిషనర్ రాంచరణ్ రెడ్డి**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా నేడు నర్సాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో 10 గంటలకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిమని మున్సిపల్ కమిషనర్ రాంచరణ్ రెడ్డి తెలిపారు. మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శశికళతో పాటు మరో పదిమంది అనుభవజ్ఞులైన వైద్య బృందం పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దంత సమస్యలతో బాధపడుతున్న పట్టణ ప్రజలు, మహిళలు, చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# బూరుగుపల్లి, భూపతిపూర్ గ్రామాల మృతుల కుటుంబాలను పరామర్శించిన

**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి ):మార్చి 15:** శనివారం జాతీయ రహదారి రాంపూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన కలాలి అమృత గౌడ్, రిషి వర్ధన్ గౌడ్,బి.భూపతిపూర్ గ్రామానికి చెందిన గోకని సాయ గౌడ్ మృతి చెందారు..ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తంచేశారు.ఆదివారంరెండుకుటుంబాలనుపరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన భార్య, తల్లిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.కుటుంబ సభ్యుల బాధను చూసి భావోద్వేగానికి ఆయన గురయ్యారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు.మృతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ అధికారులను ఆదేశించారు.సాయగౌడ్ కొడుకు, కూతురి కి 25000చొప్పున పిక్స్ డిపాజిట్ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ సాయిలు, మండల పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, బాలకిషన్ రావ్, సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.



# యావపూర్ హరిజనవాడ లో నీటి సమస్యకు పరిష్కారం

**యువకుడు కుత్తడి మహేష్ సేవాభావం**

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 15:**తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలోని హరిజనవాడలో వేసవికాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటాన్ని గుర్తించిన యువకుడు కుత్తడి మహేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చాడు. కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తన స్వంతంగా సుమారు ?20 వేల ఖర్చుతో బోరుకు మోటార్ అమర్చి నీటి సమస్యను పరిష్కరించాడు. దీంతో కాలనీవాసులుమహేష్‌కుప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన తల్లి ఎరుకలి లక్ష్మిను 2వ వార్డు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని, అందుకు కృతజ్ఞతగా ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని మహేష్ తెలిపారు. యువకులు రాజకీయంగా ఎదిగితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.అలాగే గ్రామంలో ప్రతి ఆదివారం యువతతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలనీలను శుభ్రం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ వాహనాల్లోనే వేయాలని గ్రామస్తులకు సూచించారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్దుల బిక్షపతి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి :**
పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్దుల బిక్షపతి, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.కీర్తిశేషులు బుద్దుల చెన్నయ్య జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్దుల బిక్షపతి తెలిపారు.ఈ సందర్భంగా 10వ వార్డు సభ్యురాలు మమత బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం,కిరాణా సరుకులు వంటి నిత్యావసర వస్తువులను అందజేశారు.గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు ఇది చిన్న ప్రోత్సాహమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యుడు పిట్ల కృష్ణ,పుల్లగారి వినోద్



కుమార్,ఎండి కైఫ్,సోమగారి రమేష్ తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

**- మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** సంగారెడ్డి జిల్లామనూర్ మండల పరిధిలోని మయికోడ్ గ్రామ సర్పంచ్ కర్ణం కృష్ణ రాణాపూర్ సర్పంచ్ వెంబడి సంగారెడ్డి ఆధ్వర్యంలో మహిళ సమైక్య భవనాలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళ సమైక్య భవనాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాసుతూ.... మహిళల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, కోటి మంది మహిళలు కోటేశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకెళ్తుందని



తెలిపారు.గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం అని మహిళా సమైక్య భవనాలు లేని గ్రామాల్ని గుర్తించి నిర్మించాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. మహిళల భవనాలు త్వరలో పూర్తి కావాలని భూమి పూజ కార్యక్రమం పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గ్రామాలలో మహిళా సమైక్య భవనాలకు 10 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆదివారం మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేయడం చాలా గర్వపడుతున్నాను అన్నారు. మహిళల సాధికారత స్వయం ఉపాధి సంక్షేమ కార్యక్రమాలకు ఈ భవనం సహకరిస్తుందని స్థానిక మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మయి కోడ్ గ్రామ సర్పంచ్, రానాపూర్ సర్పంచ్ వెంబడి సంగారెడ్డి, మయి కోడ్ మాజీ సర్పంచ్ అనిత సుధాకర్, మాజీ సర్పంచ్ బిరదర్ రేవప్ప,కాగ్రెస్ నాయకులు శివాజీరావు,పండరిపటేల్, సి హెచ్ శంకర్, గంగయ్య స్వామి, శేరి శంకరప్పా,నాగేందర్ రావు,జి కృష్ణ మూర్తి,అనంత్, అంగన్వాడి టీచర్ కాశమ్మ, సీనియర్ పాత్రికేయులు కర్ణం శివశంకర్, కిషన్ రావు పతులు,ఎల్ గోయి సుబ్బన్న,బీజేపీ మండల్ అధ్యక్షులు కర్ణం ఈశ్వరప్ప, యం చంద్రకాంత్, డి. నర్సింలు, ప్రభుత్వ అధికారులు, మరియు మయికోడ్ మరియు రాణాపూర్ గ్రామ ప్రజలు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మానూర్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోతులబొగూడలో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

**- మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మానవతా సహాయం**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 15:**
శివ్వంపేట మండలంలోని పోతులబొగూడ గ్రామంలో ఇటీవల జరిగిన విషాద ఘటనల నేపథ్యంలో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కుమ్మరి సాయి కుమార్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి,వారి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ఇటీవల మరణించిన కూల్చెల్మే పోచయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి వారికి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,పత్రాల పెంట గౌడ్,పత్రాల ప్రశాంత్ గౌడ్,కుశం,పందుల వెంకటేష్,గద్దె




బాబు,చాకలి రవి,పత్రాల స్వామి,మెట్టు బాబు,రాకేష్,చాపల రాజు,వినయ్,ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ఒంటరిగా ఈతకు పంపొద్దు

**పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చద్దు**

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ ( ప్రజాజ్యోతి ) మార్చి 15:** పిల్లలకు ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. పిల్లలకు నీటి లోతు తెలియకపోవడం వల్ల జారి నీటిలో పడిపోయే ప్రమాదాలు జరుగుతున్నా యని తెలిపారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవేళ పిల్లలకు ఈత నేర్పించాలని అనుకుంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదని అన్నారు.గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని చదువు లేదా ఇతర మంచి విషయాలు నేర్పించాలని ఆయన సూచించారు.



# వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం

**ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరం నడవాలి**

**శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**



**కొల్చారం (ప్రజాజ్యోతి ):** పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉన్నప్పుడే భగవంతుని చేరుకోగలు గుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ఆదివారం శివాలయ ఆశ్రమ 6 వార్షికోత్సవం సందర్భంగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సాహారణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. 333 లీటర్ల పెరుగు తో శివాలయంలోని శివలింగానికి పెరుగుతో అభిషేకం చేశారు. గురుపాదుక పూజ చేపట్టారు.ఈ సందర్భంగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ మహత్కార్యంలో భక్తులు, ప్రజలు పాల్గొని అభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మురళీధర్ పంతులు,ఆలయ అభివృద్ధి కమిటీ, భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్, పాండురంగాచారి, వీరేశం, వెంకటరమణ, రాజిరెడ్డి, ప్రభాకర్, ఆంజనేయులు, ఆరు గొండ శ్రీధర్, మురళీధర్, ఆంజనేయులు,చిన్న రాములు, దశరత్, సంతోష్, రఘు, బొజ్జ వీరేశం, సంజీవ్ రావు, సంతోష్, నాగేందర్, ఆనంద్, రామానుజం, బాలరాజు, అంజయ్య, వెంకటేష్,బాదయ్య తదితరులు ఉన్నారు.



# ఆత్మరక్షణకు 'కరాటే' కవచం

**- శిక్షణ గురువు గుండె మహేష్**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**

ప్రస్తుత సమాజంలో ఆత్మరక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అత్యవసరమని, అందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని 'సన్ షైన్ షోట ఖాన్ కరాటే అకాడమీ' శిక్షణ గురువు గుండె మహేష్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని తూప్రాన్ రోడ్డు సమీపంలో గల ఒక ఆట స్థలంలో విద్యార్థులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొని కరాటే మెళకువలను నేర్చుకున్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతకు, ఆత్మవిశ్వాసానికి కరాటే చక్కని మార్గమని శిక్షణ గురువు తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థినిలు ఆత్మరక్షణ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించాల్సిన అవసరం ఉందన్నారు.**వారానికి రెండు రోజులు శిక్షణ:**పట్టణ కేంద్రంలో ఆసక్తి గల విద్యార్థుల కోసం వారానికి రెండు రోజులు (గురువారం, ఆదివారం) ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. తమ శిక్షణతో ఇదివరకు జరిగిన ప్రతి టోర్నమెంటులో 80 శాతం విజయం సాధించామని, మున్ముందు ప్రతి విద్యార్థికి మెడల్ సంపాదించే విధంగా శిక్షణ ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## మెదక్ మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు ఆప్రాన్, గ్లోస్, మాస్క్ పంపిణిచేసిన చైర్మన్, కానుగు రాధికా, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్



**మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) మార్చి 15 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టుచున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు మరియు వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు ఆప్రాన్ గ్లౌజ్, మాస్క్ లు పంపిణీ చేశారు.పరిశుద్ధ కార్మికులు పట్టణ పరిశుభ్రత లో కీలక పాత్ర పోసిస్తున్నారని వారి ఆరోగ్య భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గారు, సానిటరీ జవాన్లు మరియు పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**మరిపెడ,మార్చి15(ప్రజాజ్యోతి):**

మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.ప్రజలకు సేవలు అందించే సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సేవలు మరింతసమర్థవంతంగా అందించగలరని పేర్కొన్నారు.ఈ హెల్త్ క్యాంప్‌లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో సిబ్బందికివివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

**– మొదటిసారి డిజిటల్ పద్ధతిలో జనగణన**

**- ఛార్జ్ అధికారులుగా మండలంలో తహసిల్దార్, మున్సిపాలిటీలో కమిషనర్**

**- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 15 :**

2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారు లు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన-- 2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారు లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డీఎఫ్ఓ జోజి గణన అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ఆదివారం. ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల న్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగు తుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. మండలంలో తహసిల్దార్, మున్సిపాలిటీలో కమిషనర్ చార్జ్ వ్యవహరిస్తారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించ డానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈసారి జరగనున్న జన గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించ నున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం గణాంక అధికారులు ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహిం చాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా శ్రీ గురు పీఠంలో అక్కల్కోట మహారాజ్ జయంతి వేడుకలు

**- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని**

**-గురు పీఠం ట్రస్ట్,వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ పిలుపు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 15:**

ఈనెల 20న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో అక్కల్కోట సమర్థ స్వామి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జి.శివకుమార్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం,మార్చి 20న కలియుగ నాలుగవ దత్తావతారుడైన శ్రీ అక్కల్కోట సమర్థ స్వామినాథ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా పంచాయతన దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా దత్త శ్రవణం,పంచాయతన సహిత మహా రుద్రాభిషేకం,అష్టోత్తర శతనామార్చన నిర్వహించబడతాయి. అనంతరం శ్రీ అక్కల్కోట స్వామి సమర్థ కలియుగ అవతారులకు ప్రత్యేక నివేదన చేసి,శ్రీ దత్త మంగళాష్టకం పఠనం,భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించనున్నారు.ఉగాది రోజు తెలుగు నూతన సంవత్సర ఆరంభం కావడంతో ఈ సృష్టికి కర్తలైన బ్రహ్మ, విష్ణు,మహేశ్వరుల అవతారమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు కలియుగ దత్తావతారుల దర్శనం ఎంతో శుభదాయకమని ఆయన పేర్కొన్నారు. ఉగాది రోజు ఈ దేవాలయాన్ని సందర్శించే భక్తుల మనోభీష్టాలు నెరవేరి సంవత్సరమంతా సర్వశుభాలు కలుగుతాయని విశ్వాసం ఉందన్నారు. దేవాలయానికి విచ్చేసే భక్తులందరికీ పేరుపేరునా అర్చనలు నిర్వహించి గురుదేవుల ఆశీస్సులు అందజేసి ప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు.అక్కల్కోట సమర్థ స్వామి మహారాజ్ 1856 సంవత్సరంలో ఉగాది రోజున అవతరించి,1878 ఏప్రిల్ 30న సమాధి చెందారు.దత్తాత్రేయ సంప్రదాయానికి చెందిన ఈ మహాగురు 19వ శతాబ్దంలో భారతదేశంలోని కర్ణాటక,మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో ఆధ్యాత్మిక బోధనలు చేసి కోట్లాది మంది భక్తులను ఆకర్షించారు.మహారాష్ట్రలోని అక్కల్కోటలో ఉన్న ఆయన ఆశ్రమం నేటికీ ప్రముఖ తీర్థయాత్రా స్థలంగా నిలిచింది.అటువంటి మహానుభావుడైన దత్తావతార సమర్థ స్వామినాథ అక్కల్కోట మహారాజ్ దివ్యమూర్తిని శ్రీ గురు పీఠంలో ప్రతిష్ఠించి ఆరాధించడం శివ్వంపేట మండల ప్రజలకు గొప్ప వరమని,పూర్వజన్మ సుకృత ఫలమని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.ఉగాది రోజు స్వామివారిని దర్శించుకొని ఆయన ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీమతి రమాదేవి,సూర్యకుమార్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజారమణ గౌడ్, మారెళ్ల మోహన్ రావు,పబ్బ మహేష్ గుప్తా,శాస్త్రుల వామన శర్మ,శ్రీ నోముల హనుమంతు,రాజ్యం బిక్షపతి,గురుపీఠం సమన్వయకర్త కొంతానపల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.